


వనం నాగయ్య, కెరటం న్యూస్

పాలేరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమా వేశంలో పాల్గొన్న బీఆర్ఎస్వర్కిం గ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఖమ్మం జిల్లా ముగ్గురు మంత్రులపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రదానంగా కాంగ్రెస్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో రెవెన్యూ పడిపోతా ఉంది, కానీ రెవెన్యూ మంత్రి అవినీతి సామ్రాజ్యం వందల వేల రెట్లు పెరిగి పోయింది అని కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థ కుప కూలుతుంది కానీ రాష్ట్ర ఆర్థిక మంత్రి డిప్యూటీ సీఎం భట్టి ఆదాయం, కమీషన దందాలు మాత్రం జోరుగా సాగుతున్నా యని అన్నారు. బాంబుల మంత్రి పొంగులేటి ఎంత ంపాదించాడంటే.. నోట్లు లెక్కపెట్టే మెషీన్లు కూడా అలస పోతున్నాయని ఎద్దేవా చేశారు. రెండు సంవత్సరాల కింద ఈడీ దాడి చేసి పట్టుకున్న వందల కోట్ల రూపాయల పైన కనీసం ప్రకటన లేదన్నారు. పొంగులేటి ఈడీ దాడి పైన బీజేపీ కానీ కాంగ్రెస్ కానీ ఎందుకు మాట్లాడలేదు





ఇన్ని రోజులని విమర్శించారు. బీజేపీతో పొంగులేటికి ఉన్న లాలూచీ కారణంగానే ఈడీ ఆయన పైన కేసు పెట్టలేదన్నారు. తెలంగాణలో కోటి ఎకరాలు తెలంగాణ రాష్ట్రంలో వివాదాస్పద జాబితాలో పెట్టి వాటిని దోచుకుంటున్నాడు. కోటి ఎకరాల పైన ఆంక్షలు పెట్టి ఆ భూము లను బెదిరించి సెటిల్మెంట్లు చేయించుకుంటూ నికృష్టమైన పనులు చేస్తున్నాడు. రేవంత్ రెడ్డి దొంగ అయితే పొంగులేటి గజదొంగ మాదిరిగా దోచు కుంటున్నాడు. పొంగులేటి డైలా గులు, అహంకారం ప్రజలందరూ చూశారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బీసీ మంత్రులు కొండా సురేఖని మాట్లాడనియ్యకుండా మైక్ కట్ చేశారు. పక్కన ఉన్న మరో బీసీ మంత్రి వాకిటి శ్రీహరి మీద కాగితాలు విసిరేశారు. ఎంత అహం కారం కాకుంటే తోటి మంత్రులతో అంత అహంకారంగా ప్రవర్తిస్తాడు. బీసీ మంత్రులు కూడా పొంగులేటి మాదిరే ప్రజలతో ఎన్నుకోబడ్డ వారని గుర్తుంచు కోవాలని కేటీఆర్ హితవు పలికారు. అధికారులను పట్టుకొని సెన్సు ఉందా అని అహంకారంతో పొంగులేటి మాట్లాడుతున్నాడు. ఇష్టానుసారంగా దోచుకోవడానికి, అక్రమ మైనింగ్ చేయడానికి నీ కుమారుడిని అడ్డు పెట్టుకొని వట్టినాగులపల్లిలో గజదొంగల భూములు దోచుకోవడానికి నీకు సెన్స్ ఉందా అని అడుగుతున్నా. వట్టినా గులపల్లిలో పదుల ఎకరాలపైన మీ కొడుకు మరియు కిరాయి మూకలు పంపి వాళ్లపై దాడి చేసింది వాస్తవం కాదా? నీ కొడుకుపైన పోలీస్ కేసు నమోదు చేస్తే ట్రాన్స్ఫర్ చేసింది వాస్తవం కాదా? నీ అన్యాయాలు, అక్రమాలు అహంకారం ప్రజలు చూడట్లేదు అనుకుంటున్నావా? అందుకే పాలేరు లో ఎప్పుడు ఎన్నిక వచ్చినా గులాబీ జెండా మాత్రమే ఎగురుతుందన్నారు. హౌసింగ్ మంత్రిగా 20 లక్షల ఇండ్లు కడితేనే ఓట్లు అడుగుతా అన్నావు కదా ఆ మాట మీద నిలబడే సత్తా ఉన్నదా? మరి సగం కాలం అయిపోయింది 10 లక్షల ఇండ్లు కట్టావా? లేదా నువ్వు కడతా అన్న 20 లక్షల ఇండ్లు నీ రాఘవ కంపెనీ ఏమైనా కడుతుందా? ఖమ్మంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలకు ఎన్ని ఇండ్లు ఇచ్చావు? వారికి 6 లక్షల రూపాయలు ఇండ్లు కట్టుకోవడానికి ఇస్తా మన్నావు ఆ మాట ఎక్కడ పోయింది. అయి నా నీకు ఇల్లు కట్టే తెలివి ఎక్కడిది, వెలుగు మట్ల మాదిరి ఇండ్లు కూలగొట్టడం, విధ్వంసం తప్ప వికాసం తెల్వదు. విధ్వంసం తప్ప వికాసం తెలవని దండుపాళ్యం ముఠా మీది. కాంగ్రెస్ రైతుల నుంచి పీల్చి పిండుకున్న భూమి శిస్తు కేసీఆర్ తీసేసిండు. కానీ కాంగ్రెస్ పార్టీ మళ్ళీ భూమి శిస్తు పెట్టి రైతులను వేధించేందు కు సిద్ధమవుతున్నది. రేవంత్ రెడ్డి మరియు రెవెన్యూ మంత్రి పొంగులేటి భూమి శిస్తు పెడతామని చెబుతున్నారు. భూమి శిస్తు పేరుతో రైతుల నుంచి ముక్కు పిండి డబ్బులు వసూలు చేస్తారా? ములుగు జిల్లాలో పొంగులేటి వేల కోట్ల ఇసుక దందా కోసం స్కెచ్ వేశాడు, చివరికి సమ్మక్క సారలమ్మ జాతర్ల టెండర్లను కూడా పొంగులేటి వదిలిపెట్ట లేదు. సమ్మక్క సారలమ్మ జాతరలో కూడా కమీషన్ల కుమ్ములాటల కోసం మంత్రులు కొట్లాడుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీలు తాతామధు, తక్కెళ్లపల్లి రవీందర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు రెడ్యా నాయక్, మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ నాయకులు దిండిగాల రాజేందర్, లింగాల కమల్ రాజ్, ఏనుగుల రాకేశ్ రెడ్డి, బమ్మెర రామ్మూర్తి మరియు తదితర పాల్గొన్నారు.

